
నారాయణఖేడ్: మహాత్ముడికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


నారాయణఖేడ్: రక్తదాన శిబిరంలో ఎంపీ సురేశ్‌షెట్కార్, ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి


సంగారెడ్డి: నివాళులర్పించిన ఎంపీ రఘునందన్‌రావు, తదితరులు


పటాన్‌చెరు: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్ కుమార్‌యాదవ్

# మహాత్ముడికి ఘన నివాళి

*జాతిపితా మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం జహీరాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భరత జాతికి అందించిన మహాత్ముడి సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.*

*- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, అక్టోబర్ 2*


ఝరాసంగం: ఎంపీడీవో కార్యాలయంలో..


సంగారెడ్డి: ఎస్పీ కార్యాలయంలో..


సంగారెడ్డి కలెక్టరేట్: తారా కళాశాలలో..


కోహీర్: నివాళులర్పిస్తున్న అధికారులు


కల్హేర్: నివాళులర్పిస్తున్న తహసీల్దార్ శివ శ్రీనివాస్


మునిపల్లి: బుసారెడ్డిపల్లిలో..


మునిపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో..


సదాశివపేట: నివాళులర్పిస్తున్న నాయకులు


జహీరాబాద్: గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు


బొల్లారం: మహాత్మా గాంధీకి నివాళులు అర్పిస్తున్న చైర్‌పర్సన్ రోజా బాల్‌రెడ్డి, కార్మికులు


అమీన్‌పూర్: జాతిపితకు నివాళులర్పిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి


కంది: వేసి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్, నాయకులు


అందోల్: జోగిపేటలో..


గుమ్మడిదల: రైతు సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు


జిన్నారం: కొడకంచిలో నివాళులర్పిస్తున్న నాయకులు, గ్రామస్తులు


రామచంద్రాపురం: భారతీనగర్‌లో నివాళులర్పించిన కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి


హత్నూర: నస్తీపూర్‌లో జాతిపితకు నివాళి అర్పిస్తున్న గ్రామస్తులు

## సీఎంఆర్ఎఫ్ పేదలకు భరోసా

జహీరాబాద్, అక్టోబర్ 2: అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు దవాఖానల్లో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తుందని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అల్లీపూర్ గ్రామానికి చెందిన పద్మమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.24 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బండిమోహన్, మీతున్‌రాజ్, శివప్ప, దీపక్ అప్పి తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారుకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నారాయణఖేడ్, అక్టోబర్ 2: మండల పరిధిలోని జగన్నాథ్‌పూర్‌కు చెందిన పోచమ్మకు బుధవారం మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. పోచమ్మకు దవాఖాన ఖర్చుల కింద రూ.14వేలు మంజూరయ్యాయని తెలిపారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, కౌన్సిలర్లు అభిషేక్ షెట్కార్, విఠల్ పాల్గొన్నారు.

***నిజాంపేట్‌లో..***

నిజాంపేట్, అక్టోబర్ 2: మండల పరిధిలోని మునిగెపల్లి గ్రామానికి చందిన జింకల బాలవ్వకు మంజూరైన రూ.28,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అందజేశారు. సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు జగదీశ్వర్‌చారి, మాజీ సర్పంచ్ నవాబ్ పాటిల్, నాయకులు అశోక్, శేఖర్, పుట్టి కాశి, కుర్మ పోచయ్య, గోపాల్, లింగయ్య, అంబదాసు తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయిలో మెరిసిన విద్యార్థులు

బొల్లారం, అక్టోబర్ 2: జాతీయస్థాయి ఖోఖో క్రీడా పోటీల్లో బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. గత నెల 29, 30 తేదీల్లో వరంగల్‌లో జరిగిన క్రీడల్లో పాఠశాల బాలికల టీం సభ్యులు నవ్య, ప్రియాంషీ, షీలా, నందిని, తన్మయి, సుహానా, రేణుక, అస్వి, శాస్త్రవి అండర్ 14 విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. నిర్వాహకుల చేతుల మీదుగా ట్రోఫీతోపాటు మెడల్స్ అందుకున్నారు.

## కాలుష్యంపై సమష్టిగా పోరాడాలి

జిన్నారం, అక్టోబర్ 2: ఖాజీపల్లి గ్రామస్తులు ఎదుర్కొంటున్న కాలుష్య సమస్యపై సమష్టిగా పోరాడాలని నాయకులు, ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామంలోని గాంధీ విగ్రహం చౌరస్తాలో కాలుష్య సమస్యపై బుధవారం నిర్వహించిన సమావేశంలో పలువురు గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. గ్రామ శివారులోని గండి చెరువుకు పెంచిన ఎఫ్‌టీఎల్ పరిధిని తగ్గించాలన్నారు. పెంచిన చెరువు ఎఫ్‌టీఎల్‌తో వ్యవసాయం చేసే అవకాశం లేక రైతులకు జీవనోపాధి కరువైందన్నారు. గ్రామంలో నీటి ఎద్దడిని నివారించాలని, వ్యవసాయ భూమిని కాపాడాలని, నీటి కాలుష్యం తగ్గించి రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా చూడాలని సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్ల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ ఆకుల భార్గవ్, నాయకులు ఆకుల నవీన్‌కుమార్, ఆర్‌కే ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది దండే రమాకాంత్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ సత్యనారాయణ

## పరిసరాల శుభ్రతపై అవగాహన


జోగిపేటలో పరిసరాలు శుభ్రం చేస్తున్న మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది

అందోల్, అక్టోబర్ 2: అందోల్–జోగిపేట మున్సిపల్ పరిధిలోని ప్రజలకు స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ మున్సిపాలిటీకి సహకరించాలని మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, కమిషనర్ తిరుపతి కోరారు. వార్డుల్లో పేరుకు పోయిన చెత్తను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత శుభ్రతను పాటిస్తూ కాలనీలను స్వచ్ఛంగా తీర్చిదిద్దాలన్నారు. క్రమం తప్పకుండా సిబ్బంది చెత్తను సేకరిస్తారన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు సురేందర్‌గౌడ్, చిట్టి బాబు, దుర్గేశ్, చందర్‌నాయక్, నాగరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినయ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థినులు

జహీరాబాద్, అక్టోబర్ 2: జహీరాబాద్ మండలంలోని అల్గోల్ తెలంగాణ మైనార్టీ రెసిడెన్సియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్ సొసైటీ కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థినులు ఎంబీబీఎస్ సీట్లను సాధించినట్టు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రూబీనాబేగం తెలిపారు. 2024 నీట్ పరీక్షను కళాశాలకు చెందిన 19 మంది విద్యార్థులు రాశారని, మొదటి విడత కౌన్సెలింగ్‌లోనే కళాశాలకు చెందిన బత్తిని గాయత్రి, రేబా ఫాతిమా, తస్నీయ తన్‌సేన్, జువేరియా వసీం, సానియా, నందినీ, సైస్తఫాతీమాలు ఎంపికకావడం హర్షణీయమన్నారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంబీబీస్ ఉచిత సీట్లను సాధించేందుకు కృషి చేసిన కళాశాల అధ్యాపకులను అభినందించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వట్‌పల్లిలో రేపు వైద్య శిబిరం

అందోల్, అక్టోబర్ 2: సహార దవాఖాన ఆధ్వర్యంలో వట్‌పల్లి మండల కేంద్రంలోని వెంకటఖాజా అప్పగారి దర్గా ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని న్యూరో ఫిజిషియన్ డాక్టర్ ధీమంత్ రెడ్డి తెలిపారు. న్యూరాలజీకి సంబంధించిన సమస్యలపై ఉచిత కన్సల్టెంట్ ఉంటుందని పేర్కొన్నారు. సంతాన, తదితర సమస్యలున్న స్త్రీలు వైద్య నిపుణులు డాక్టర్ శ్రేయ దేశాయిని వైద్య శిబిరంలో సంప్రదించాలని కోరారు.

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

జహీరాబాద్, అక్టోబర్ 2: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని జహీరాబాద్ బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బుధవారం పట్టణంలోని బాగారెడ్డిపల్లి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. హామీల అమలులో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క పలు సమావేశాల్లో చెప్పారని, జహీరాబాద్ మున్సిపాలిటీ, విలీన గ్రామాల్లో పది వేల మంది పేద, మధ్యతరగతికి చెందిన ప్రజలు ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామరవికిరణ్, పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు యాకూబ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు శివప్ప, నాయకులు జాకీర్, చంద్రయ్య, గణేశ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ రవికిరణ్

## బైకుల దొంగలు అరెస్టు

రామచంద్రాపురం, అక్టోబర్ 2: బైకుల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురిని కొల్లూర్ పోలీసులు అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. లాలాగూడకు చెందిన హరీశ్ గత నెల 26న తన మార్కెటింగ్ పని మీద తెల్లాపూర్‌కి వచ్చి రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ ముందు తన పల్సర్ బైక్‌ని పార్క్ చేసి లోపలికి వెళ్లి భోజనం చేసి బయటకు వచ్చి చూసేసరికి బైక్ కనిపించలేదు. వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మంగళవారం రాత్రి ఉస్మాన్‌నగర్ రోడ్డులో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా పల్సర్ బైక్‌పైన వచ్చిన భానుప్రసాద్, అతని భార్య కీర్తనను ఆపి తనిఖీ చేయగా దొంగతనం జరిగిన బైక్‌గా గుర్తించారు. విచారణలో భానుప్రసాద్ నిజాన్ని ఒప్పుకున్నాడు. తన స్నేహితుడు సేలం సాయితో కలిసి కొల్లూర్, బోయగూడ, భువనగిరి, కాజీపేట, జనగామ, కుషాయిగూడలో 14 బైక్‌లను దొంగతనం చేసి వట్టిపల్లికి చెందిన మరో స్నేహితుడు కరుణాకర్‌కు అమ్మినట్లు చెప్పారు. వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవాళ్లమని ఒప్పుకున్నాడు. దీంతో పోలీసులు కరుణాకర్‌ని జగదేవ్‌పూర్‌లో అదుపులోకి తీసుకొని భానుప్రసాద్ నుంచి ఐదు బైక్‌లు, కరుణాకర్ నుంచి నాలుగు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. భానుప్రసాద్, అతని భార్య కీర్తన, కరుణాకర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## మొక్కలు నాటాలి

ఝరాసంగం, అక్టోబర్ 2: మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తేనే భావితరాలకు మనం మంచి వాతావరణాన్ని అందించిన వారమవుతామని జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఝరాసంగం పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన సచ్ఛతాహీ సేవా కార్యక్రమానికి హాజరై మొక్కలు నాటి నీరుపోశారు. మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో సుధాకార్ ఆధ్వర్యంలో సచ్ఛతాహీ సేవ ముగింపు, ఈజీఎస్ ప్రారంభ గ్రామ సభను నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలంటూ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంత్, ఎస్ఐ నరేశ్, ఎపీవో రాజ్‌కుమార్, కస్తుర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల, బీసీ హాస్టల్ వార్డెన్ శారద, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశ వర్కర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


మొక్కలు నాటుడీఎస్పీ రామ్మోహన్ రెడ్డి


బొల్లారం: బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ చంద్రారెడ్డి దంపతులు

**సందడిగా పూల పండుగ**

పూల పండుగ ప్రారంభమైంది. బతుకమ్మ వేడుకల సందర్భంగా మొదటి రోజు బుధవారం మహిళలు తీరొక్కపూలతో బతుకమ్మలను తయారు చేసి ఒక దగ్గర చేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు.


గుమ్మడిదల: కానుకుంటలో ఎంగిలిపూల బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## పారిశుధ్య కార్మికులకు సన్మానం

బొల్లారం, అక్టోబర్ 2: పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు మహాత్ముడి చిత్రపటానికి నివాళులులర్పించారు. అనంతరం పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. స్వచ్ఛ మున్సిపాలిటీకి వారు చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్‌రెడ్డి, కమిషనర్ మంగతాయారు, ఆర్వో నర్సింహులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్, బిల్ కలెక్టర్లు రఘురాంరెడ్డి, ప్రదీప్, అలీ, నారాయణ, వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది సునీత, మహేందర్ పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన


ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న విద్యాశాఖ అధికారులు

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 2: డీఎస్సీ 2024కు సంబంధించి 1:3 అభ్యర్థుల ఒరిజినల్ ధ్రువపత్రాలను సెయింట్ ఆంథొనీస్ పాఠశాలలో పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ అభ్యర్థుల జాబితాను తెలంగాణ పాఠశాల విద్యా శాఖ వెబ్‌సైట్ www.schooledu.telanagana.gov.inలో పొందుపర్చినట్లు తెలిపారు. ధ్రువీకరణ ఫారం కూడా ఇదే వెబ్ సైట్‌లో అందుబాటులో ఉన్నదన్నారు. ఫారంతో పాటు గెజిటెడ్ అధికారి ధ్రువీకరించిన 1 నుంచి 7వ తరగతి వరకు బోనాఫైడ్, ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, బీఎడ్ ధ్రువపత్రాలు, ఆధార్‌కార్డు, లేటెస్ట్ కమ్యూనిటీ, క్యాస్ట్, దివ్యాంగ పత్రం, డీఎస్సీ హాల్‌టికెట్ నంబరు, ర్యాంకు కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరుకావాలని కోరారు. ఎవరైనా అభ్యర్థులు నకిలీ ధ్రువపత్రాలు సమర్పిస్తే వారిని కఠినంగా శిక్షించాలని ఎస్‌జీటీయూ ఆధ్వర్యంలో డీఈవో వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఇందులో ఎస్‌జీటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుల ప్రభాకర్, నిమ్మల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుల రహిత సమాజమే లక్ష్యం

సంగారెడ్డి, అక్టోబర్ 2: సమాజంలో అంటరానితనం, కుల వివక్షత ఇంకా కొనసాగుతూనే ఉందని, కుల రహిత సమాజానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని, అదే తమ లక్ష్యమని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్ అన్నారు. కేవీపీఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో జెండా ఆవిష్కరించారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, ఉపాధ్యక్షుడు శివకుమార్ తదితరులున్నారు.

## నేడు వాహనాల వేలం

సంగారెడ్డి, అక్టోబర్ 2: జిల్లాలో వివిధ కేసుల్లో పట్టుబడిన రెండు వాహనాలకు గురువారం వేలం వేస్తామని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నజీర్ పాషా బుధవారం ప్రకటనలో తెలిపారు. ఇందులో ఒక ఫోర్ వీలర్, ఒక ద్విచక్ర వాహనం ఉన్నట్లు పేర్కొన్నారు. అసక్తి గల వారు గురువారం ఉదయం 11 గంటలకు ఎక్సైజ్ కార్యాలయంలో నిర్వహించే వేలంపాటలో పాల్గొని వాహనాలను సొంతం చేసుకోవచ్చని సూచించారు.

## శానిటేషన్ కిట్స్ అందజేత

జహీరాబాద్, అక్టోబర్ 2: మొగుడంపల్లి మండలంలోని ధనసిరి పంచాయతీ కార్మికులకు శానిటేషన్ కిట్స్ అందజేశారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం పంచాయతీ కార్యాలయంలో కార్మికులకు శానిటేషన్ కిట్స్‌లను పంచాయతీ కార్యదర్శి నాగభూషణం అందజేశారు.

**IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT: HYDERABAD**
**C.R.P No.2676 of 2023**

Between:
Venkata Narsimha Raju ... Petitioner
AND
G.Prasad Rao & others ...Respondents
To.
G.Prasad Rao S/o Late G.Nagabhushanam Aged about 66 years, Occ: Politician, R/o H.No.14-81/61/1, Plot NO.262/B, Beeramguda, Raghavendra Colony, Ameenpur Village & Mandal, Sangareddy District, Telangana State.
...Respondent No.1

Take notice that the Petitioner in the above matter has filed Civil Revision Petition before the Hon'ble High Court for the State of Telangana, at: Hyderabad of the order dated 24 July, 2023 in LA No.503 of 2022 in O.S No.54 of 2021 on the file of the Hon'ble Senior Civil Judge Cum Assistant Sessions Judge, Sangareddy against you and others. The said matter is posted for hearing on 21.10.2024. And further take notice that unless you enter an appearance personally or through your pleader/ advocate, the matter will be heard and decided in your absence.

By the Order of the Hon'ble High Court dated: 25.09.2024

**M/s. S. RAVINDAR REDDY**, Advocate,
Off #504, KSR SNR HEIGHTS, HT. Line Road, Petbasheerabad, Hyderabad-500067, 9490116454.

**IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE AT: ZAHEERABAD.**
**O.S.NO. 272 OF 2020**

Between:
Kuncharam Shiva kumar Rep by his natural mother Narsamma ...Petitioner /Plaintiff.
AND
Smt. Ningamma & others ...Respondents/ Defendants

**PUBLIC NOTICE**

As per the order of the Hon'ble Junior civil Judge Court at Zaheerabad vide in I.A.No. 1217 of 2023 in O.S.No 272 of 2020, the following person is parties as defendant No.3.
To,
**D3 : - Kuncharam Adivanna S/o Kuncharam Pentanna @ Pentappa, Aged about 50 years, Occ: Agriculture, R/o H.No.1-48, Anegunta Village, Zaheerabad Mandal, Sangareddy District,Telangana State.**

Take notice that Petitioner filed the above suit for partition and separate possession in respect of the suit schedule property against Defendant No. 3 before the said Hon'ble court. The case is posted on 04/10/2024. for appearance before the said court on the said date at 10.30 a.m. You i.e., Defendant-3 or. If anyone has any claim or objection appear before Honourable Junior civil Judge Court At Zahirabad on above said date and time by person or through Advocate, otherwise on the said date and time before the said court the case will be decided as per law.

// BY ORDER OF THE COURT //
DATE: 03/10/2024.
PLACE: ZAHIRABAD

**G.SRINIVAS REDDY**, B.A.LL.B, Advocate,
ZAHIRABAD. Ph:8008218113

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657